క్లుప్తంగా

భూమనను కలిసిన సత్యవేడు సమన్వయకర్త రాజేష్



టీటీడీ చైర్మన్‌ను సత్కరిస్తున్న సత్యవేడు సమన్వయకర్త రాజేష్

తిరుపతి మంగళం : టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని గురువారం వైఎస్సార్ సీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త రాజేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కరుణాకరరెడ్డికి శాలువా కప్పి సత్కరించారు.

టీటీడీ చైర్మన్‌కు తిరుత్తణి కాశీస్వామి ఆశీర్వాదం



భూమన కరుణాకరరెడ్డిని ఆశీర్వదిస్తున్న తిరుత్తణి కాశీస్వామి

తిరుపతి మంగళం : టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని గురువారం పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో తిరుత్తణి కాశీస్వామి కలిశారు. అనంతరం వేదమంత్రాలతో ఆయనను ఆశీర్వదించారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు



టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు

తిరుమల: శ్రీవారిని గురువారం ఏపీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, తెలంగాణ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తెలంగాణ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి భగవత్ కరాడ్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా టీటీడీ అధికారులు లడ్డు, ప్రసాదాలతో సత్కరించారు.

కస్తూర్బా గాంధీకి ఘన నివాళి



కస్తూర్బా గాంధీకి నివాళులర్పిస్తున్న ట్రస్ట్ డైరెక్టర్లు, సభ్యులు

తిరుపతి కల్చరల్: కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీసీ.రాయులు ఆధ్వర్యంలో గురువారం ట్రస్ట్ కార్యాలయంలో కస్తూర్బా గాంధీ వర్ధంతిని జరుపుకున్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు పి.రామచంద్రారెడ్డి, రుద్రరాజు శ్రీదేవి, బండి మధుసూదన్‌రెడ్డి, కృష్ణమూర్తి, సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో వీసీ తనిఖీలు



ఇంజినీరింగ్ విద్యార్థులతో మాట్లాడుతున్న వీసీ శ్రీకాంత్‌రెడ్డి

తిరుపతి సిటీ: ఎస్వీయూ వీసీ శ్రీకాంత్‌రెడ్డి గురువారం ఇంజినీరింగ్ విభాగాన్ని, క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు, పనితీరు పరిశీలించారు. ఇంజినీరింగ్ విభాగంలోని 13 మంది ఉద్యోగులు ఆఫీసు సమయంలో విధులకు గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి మెమోలు ఇచ్చారు. వీసీ మాట్లాడుతూ ఉద్యోగులు సమయపాలన పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక నుంచి ఎస్వీయూ సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థుల సహకారంతో వర్సిటీలోని భవనాల మరమ్మతులు, కట్టడాలను చేపట్టాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వర్సిటీలోని క్యాంటీన్‌లో పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి పలు సూచనలు చేశారు.

తిరుపతి నగర అభివృద్ధే లక్ష్యం

- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి
- వైఎస్సార్‌సీపీని ఆదరించాలని వినతి



అభినయ్‌రెడ్డిని సత్కరిస్తున్న నాయకులు, ప్రజలు



మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం : 'ఇక్కడే పుట్టా.. ఇక్కడే పెరిగా.. తిరుపతి నగరంలోని ప్రతి సందూ తిరిగా.. సమస్యలను తెలుసుకున్నా.. పుట్టిన గడ్డకు మంచి చేయాలన్న తలంపుతో మీ బిడ్డగా మీ ముందుకు వచ్చాను. తిరుపతి నగర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నా. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించండి' అని డిప్యూటీ మేయర్, వైఎస్సార్ సీపీ తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి కోరారు. ఆయన గురువారం తిరుపతి చెన్నారెడ్డికాలనీ, సుందరయ్య నగర్‌లోని చేపల మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్నారు. ఆయనకు స్థానికులు బ్రహ్మరథం పట్టారు. హారతులు పట్టి గజమాలలతో సత్కరించారు. అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగర ప్రజల సంక్షేమంతోపాటు, అభివృద్ధి కోసం రాజీలేని నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ఇందులో భాగంగా మాస్టర్ ప్లాన్ రోడ్లు, ప్రతి వీధిలో సీసీరోడ్లు, ఫ్రీ లెఫ్ట్‌లు, ప్రధాన కూడళ్ల సుందరీకరణ పనులు చేపట్టినట్టు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిని గెలిపిస్తే మరెన్నో పనులు చేస్తామని పేర్కొన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాల కోసం చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు వలసలు పోకుండా పుట్టిన తిరుపతిలోనే ఉద్యోగాలు చేసుకునేలా పెద్ద పెద్ద ఐటీ కంపెనీలను తీసుకొస్తామని హామీ ఇచ్చారు. తిరుపతి నగరంలోని ప్రతి సందులోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించి క్రైం ఫ్రీ సిటీగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వరికుంట్ల నారాయణ, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ పోలిరెడ్డి నాగిరెడ్డి, పార్టీ నాయకులు నాదముని, చక్రవర్తి, యోగాంజనేయులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సరదాగా కాసేపు



నిత్యం ప్రజాసేవలో ఉండే ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి గురువారం ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, మేయర్ డాక్టర్ శిరీష, డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ, డీఎస్పీలు, సీఐలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కొంతసేపు సరదాగా గడిపారు. తిరుపతి నడిబొడ్డున ఉన్న కృష్ణాపురం ఠాణా వద్ద ఉన్న ఒక టీస్టాల్‌లో తేనీరు సేవించారు. ప్రజా ప్రతినిధిగా బిజీ షెడ్యూల్ ఉన్నా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారితో కలిసి నడవడం భూమన ప్రత్యేకత. నగర పర్యటనలో భాగంగా సహచరులతో కలిసిన ఎమ్మెల్యే భూమన రోడ్డుపై టీ తాగుతున్న దృశ్యాలను పాదచారులు, వాహనదారులు ఆసక్తిగా తిలకించారు.
– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

ఘనంగా ఉత్కళ పీఠం రజతోత్సవం



రజతోత్సవ లోగోను ఆవిష్కరిస్తున్న అతిథులు

తిరుపతి సిటీ: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఉత్కళ పీఠం(ఒడిశా చైర్) ఏర్పాటు చేసి 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా రజతోత్సవం ఘనంగా నిర్వహించారు. వర్చువల్ విధానంలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పాల్గొని వర్సిటీలో నూతన భవనాలను ప్రారంభించారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి ఇస్కాన్ మందిరం అధ్యక్షుడు రేవతి రమణదాస్ ప్రభు సిల్వర్ జూబ్లీ శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. శ్రీజగన్నాథ సంస్కృతిని, భారత సంప్రదాయాలను విద్యార్థులతో పాటు తిరుపతి నగరవాసులకు బోధించడం హర్షణీయమన్నారు. మహామహోపాధ్యాయ సాధు భద్రేశదానస్వామి మాట్లాడుతూ వర్సిటీ భారతీయ సనాతన ధర్మాన్ని సంరక్షించడంలో, సంస్కృత భాషను విశ్వవ్యాప్తి చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తోందని కొనియాడారు. వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ శ్రీవారి ఆశీస్సులతో వర్సిటీ అభివృద్ధికి అవిశ్రాంత కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం సాంస్కృత కార్యక్రమాలు రంజింపజేశాయి. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో ర్యాలీ నిర్వహించారు. అతిథులు సిల్వర్ జూబ్లీ లోగో, జగన్నాథ సాహిత్యం, చైతన్య ఫిలాసఫీ గ్రంథాలను ఆవిష్కరించారు. ఉత్కళ పీఠం డైరెక్టర్ జ్ఞానరంజన పండా, ప్రొఫెసర్ హరినారాయణ పండా, మాజీ వీసీ హరేకృష్ణ శతపథి, శంకర్‌నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం



కలెక్టర్‌కు ప్రసాదాలు అందజేస్తున్న కమిటీ సభ్యులు

తిరుపతి అర్బన్: తలకోన సిద్ధేశ్వరస్వామి ఆలయంలో జరిగే మహా శివరాత్రి ఉత్సవాలకు రావాలని కలెక్టర్ లక్ష్మీశను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. స్వామి వారి ప్రసాదాలు పంపిణీ చేశారు.

హార్లీ డేవిడ్ సన్ ఎక్స్‌–440 స్కూటర్స్ ఆవిష్కరణ



కొత్త బైకలను ఆవిష్కరిస్తున్న హీరో మోటార్ కార్ప్ ప్రతినిధి, పృథ్వీ షోరూం అధినేతలు

తిరుపతి కల్చరల్: మోటార్ బైక్ తయారీలో అగ్రగామి సంస్థ హీరో మోటార్ కార్ప్ నూతనంగా రూపొందించిన హార్లీ డేవిడ్ సన్ ఎక్స్‌–440 బైక్స్‌ను గురువారం పృథ్వీ హీరో ప్రతినిధులు మార్కెట్‌లోకి విడుదల చేశారు. మానస సరోవర్ హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హీరో మోటార్ కార్ప్ ఏరియా మేనేజర్ విజయకాంచన్, పృథ్వీ షోరూం అధినేతలు పృథ్వీ రెడ్డి, మోహన్‌రెడ్డి హార్లీ డేవిడ్ సన్ ఎక్స్‌–440 బైకలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ హార్లీ డేవిడ్‌సన్ ఎక్స్‌–440 బైక్ ఎక్స్ షోరూం ధర రూ.2,59,500 నుంచి ప్రారంభమవుతుందన్నారు. ప్రస్తుతం 15 బైక్స్‌ను విడుదల చేశామని, ఇంకా 90 కొత్త బైక్స్ కోసం బుకింగ్ చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో హీరో షోరూం జీఎం హిమబిందు, సర్వీస్ జీఎం నాగేంద్ర, నెట్ వర్క్ మేనేజర్ పూర్ణచంద్ర పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలి



మాట్లాడుతున్న సెట్విన్ సీఈవో మురళీకృష్ణ

తిరుపతి కల్చరల్: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలని సెట్విన్ సీఈవో మురళీకృష్ణ, రిటైర్డ్ కమిషనర్ పి.మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మబ్బు సూర్యనారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్, సెట్విన్ సంయుక్తంగా గురువారం ఒక ప్రైవేటు హోటల్‌లో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ టైలరింగ్‌లో శిక్షణ పొంది స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. హోటల్ రంగంలో రాణిస్తున్న మబ్బు సూర్యనారాయణరెడ్డి గత 15 ఏళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలు, విద్యార్థులు, దివ్యాంగులు, పేదలకు చేయూత ఇవ్వడం అభినందనీయమన్నారు. మబ్బు సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా సమాజ హితం కోసం కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు. పేద 50 మంది మహిళలను రెండు బ్యాచ్‌లుగా టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అభినయ ఆర్ట్స్ కార్యదర్శి బీఎన్.రెడ్డి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న ఎస్వీ ఆయుర్వేద వైద్యులు

తిరుపతి సిటీ : పద్మావతీ మహిళా వర్సిటీలోని మహిళా అధ్యయన కేంద్రంలో అసోసియేట్ ప్రొఫెసర్ ఉమాదేవి ఆధ్వర్యంలో గురువారం బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పురాతన కాలం నుంచి ఆయుర్వేద వైద్యానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఆయుర్వేద మందులు శరీరానికి హాని కలిగించకుండా వ్యాధుల నియంత్రణ, నివారణ చేస్తాయన్నారు. అనంతరం ఎస్వీ ఆయుర్వేద కళాశాల నుంచి విచ్చేసిన డాక్టర్ ఎజూష ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఐక్యంగా హక్కులు సాధించుకుందాం



ఐక్యత చాటుతున్న బీసీ సంక్షేమ సంఘం నేతలు

తిరుపతి కల్చరల్: బీసీలంతా ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకుందామని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. తిరుపతిలోని ఒక ప్రైవేట్ కల్యాణ మండపంలో గురువారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు రానున్న ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు సీట్లు కేటాయించాలని కోరారు. పెత్తందారుల ఆధిపత్యంలో బీసీలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీ వర్గాలకు 90 ఎమ్మెల్యే స్థానాలు, 13 ఎంపీ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన రాజకీయ పార్టీలకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్, బీసీ విద్యార్థి సంఘం నేత వాసు, ఉపాధ్యక్షుడు మధు మార్గాచారి, రాయలసీమ కో ఆర్డినేటర్ జ్ఞాన జగదీష్, బీసీ సంఘర్షణ సమితి నేత బుసగాని లక్ష్మయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం నేత ఉమాపతి, ఈడిగ సంఘం నేత నారాయణస్వామి గౌడ్, దేవాంగ సంఘం నేత గిరిప్రసాద్, మహిళా అధ్యక్షురాలు యశోద, యువజన విభాగం నేత శ్రీనివాసులు పాల్గొన్నారు.

సాయిబాబా మందిరానికి ఏసీల వితరణ



దాతను సత్కరిస్తున్న సాయిబాబా సేవా సమాజం ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: కొంకావీధిలోని షిరిడీ సాయిబాబా మందిరానికి తిరుపతికి చెందిన సీవీఎస్.సుశీలరెడ్డి రెండు ఏసీలు వితరణ చేశారు. ఆమెను సాయిబాబా సేవా సమాజం ప్రతినిధులు ఘనంగా సత్కరించి అభినందించారు. సమాజం గౌరవాధ్యక్షుడు మబ్బు దేవనారాయణరెడ్డి, అధ్యక్షుడు బాలకృష్ణ, కార్పొరేటర్ కుడితి సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు పి.విజయలక్ష్మి, వ.లక్ష్మి, సహాయ కార్యదర్శి దుర్గం శ్రీనివాస్, కార్యదర్శి మర్ధం శివ పాల్గొన్నారు.

విద్యే విలువైన ఆభరణం



విద్యార్థినులకు పుస్తకాలు అందజేస్తున్న ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కె.మధుసూదన్

తిరుపతి(అలిపిరి): విద్యే విలువైన ఆభరణమని, బాలికలు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కె.మధుసూదన్ తెలిపారు. సత్యనారాయణపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఆర్‌పీఎఫ్ (రైల్వే) ఆధ్వర్యంలో 'పిల్లలు–వారి భద్రత, బాలికా విద్య–పరిరక్షణ, అదనపు పాఠ్యాంశాలను నేర్చుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ బాలికలు చదువుతోపాటు స్వీయ రక్షణపై శిక్షణ తీసుకోవాలని సూచించారు. 100, 139, 1098, 181 టోల్ ఫ్రీ నంబర్ల గురించి వివరించారు. బాలికలు తమ లక్ష్యాలను ఎలా సాధించుకోవాలనే అంశంపై అవగాహన కల్పించారు. పదో తరగతి అనంతరం ఎంచుకోవాల్సిన కోర్సులు, ఉపాధి అవకాశాల గురించి రూపొందించిన కెరీర్ గైడెన్స్ బుక్‌లెట్లను విద్యార్థినులకు అందజేశారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేస్తున్న ప్రవీణ్

తిరుపతి కల్చరల్: డాక్టర్ వై.ప్రవీణ్ సహకారంతో సొసైటీ ఫర్ సోషల్ సర్వీస్ సంస్థ కార్యదర్శి ఎస్.సుబ్రమణ్యం గురువారం కొర్లగుంటలోని జెడ్‌పీహెచ్ఎస్‌లోని విద్యార్థులకు ఉచితంగా విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నేటి పోటీతత్వ సమాజంలో విద్యార్థులు బాగా చదవి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. జోష్ ప్రాపర్టీస్ అధినేత డాక్టర్ ఈశ్వర్‌ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మంచి విద్యను అందిస్తోందని, ప్రతి విద్యార్థీ బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి, అధ్యక్షుడు వైఎస్.బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.మధు పాల్గొన్నారు.

సగం ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలు మాదిగలకు ఇవ్వాలి

తిరుపతి కల్చరల్: వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మాదిగ, మాదిగ ఉపకులాలకు ఎస్సీ రిజర్వుడు ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లో సగం సీట్లు కేటాయించాలని మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.సుబ్బయ్య డిమాండ్ చేశారు. ఆయన గురువారం ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. మాదిగ మహాజన సంఘం అధ్యక్షుడు సుధాకర్‌బాబు, ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ పి.గోపి, మాదిగ మహావీరుల సంఘం అధ్యక్షుడు కె.చిరంజీవి, ఎంఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు వాళముని, ఏపీ ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు శంకర్, ఆది జాంబవ సంఘం అధ్యక్షుడు టి.కృష్ణ, అరుంధతి ఫెడరేషన్ గంగాధరం, అమరనాథ్, రాజేంద్ర పాల్గొన్నారు.

నారాయణాద్రిలో విజయవంతంగా గుండె శస్త్రచికిత్సలు



డాక్టర్ త్రిలోక్‌ను సత్కరిస్తున్న ఆసుపత్రి యాజమాన్యం

తిరుపతి తుడా: అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన నారాయణాద్రి ఆసుపత్రిలో గుండె సంబంధిత శస్త్ర చికిత్సలను విజయవంతంగా చేస్తున్నట్లు ఆసుపత్రి సీఈవో డాక్టర్ శ్రీధర్‌ముని తెలిపారు. అనతి కాలంలోనే 200 శస్త్రచికిత్సలను పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఆసుపత్రి ప్రాంగణంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు త్రిలోక్ వైద్య బృందాన్ని సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రిలో కార్డియోథొరాసిక్, వాస్క్యులర్ శస్త్ర చికిత్సలను అత్యున్నత ప్రమాణాలతో ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు 200 శస్త్ర చికిత్సలను పూర్తి చేశామని చెప్పారు. ఇందులో ఆరోగ్యశ్రీ ద్వారా 90 శాతం రోగులకు ఉచితంగా శస్త్రచికిత్సలు చేసినట్టు వివరించారు. కార్డియాక్ బైపాస్, వాల్వ్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు, వాస్క్యులర్ సర్జరీలు, కార్డియాక్ థొరాసిక్ సర్జరీలు తమ ఆసుపత్రిలో చేస్తున్నట్లు చెప్పారు. డాక్టర్ త్రిలోక్ మాట్లాడుతూ ఆస్టర్ నారాయణాద్రిలో అత్యాధునిక వైద్య పరిజ్ఞానం అందుబాటులో ఉందన్నారు. ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ సునంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ అనతి కాలంలోనే అత్యధిక గుండె సంబంధిత శస్త్ర చికిత్సలను నిర్వహించడం తమ ఆసుపత్రికి మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆసుపత్రి మరో డైరెక్టర్ ఎస్వీ ప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ పాల్గొన్నారు.

చంద్రగిరి పోలీస్ స్టేషన్ తనిఖీ

చంద్రగిరి: తిరుపతి జిల్లా ఎస్పీ మలికాగార్గ్ గురువారం చంద్రగిరి సబ్ డివిజన్, చంద్రగిరి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఎస్‌హెచ్‌వో, స్టేషన్ సిబ్బంది పనితీరును సమీక్షించారు. జనరల్ డైరీ, కేసు డైరీ, కోర్టు క్యాలెండర్ తదితర రికార్డులను పరిశీలించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మహిళా సంబంధిత నేరాలపై వెంటనే స్పందించాలని సూచించారు. భాకరాపేట ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. గాదంకి టోల్ ప్లాజా, రంగంపేట చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రౌడీషీటర్లు, పాత నేరస్తులు, అనుమానితులపై నిఘా ఉంచాలన్నారు. ఇప్పటివరకు బైండోవర్ చేసిన వారి వివరాలను పరిశీలించారు. డీఎస్పీ శరత్‌రాజ్ కుమార్, సీఐలు రామయ్య, శ్రీకాంత్ రెడ్డి, మస్తాన్ వలి, ఎస్ఐలు అనిత, జగన్నాథ రెడ్డి, చిరంజీవి, షేక్‌షావలి, ఈశ్వరయ్య, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతి ఇంటా వెలుగులు

- పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య
- నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే ఆర్థిక ప్రయోజనాలు
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- 'వై ఏపీ నీడ్స్ జగన్'కు జననీరాజనం



పాడిపేటలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిపై పూలవర్షం కురిపిస్తున్న అభిమానులు



బైక్ ర్యాలీలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు విరాజిల్లుతున్నాయని తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా పాడిపేట, రామానుజపల్లి, చెర్లోపల్లి, పుదిపట్ల, పేరూరు, లింగేశ్వరనగర్ పంచాయతీల్లో పర్యటించారు. ఆయనకు పుదిపట్ల పంచాయతీలో పార్టీ శ్రేణులు భారీ గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. యువకులు బైక్ ర్యాలీతో ఆహ్వానం పలికారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులతో పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య చేరువ చేశారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ఆర్థిక ప్రయోజనాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే జమచేస్తున్నట్టు వివరించారు. నాడు వైఎస్సార్ రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చారని, నేడు ఆయన తనయుడు జగనన్న ఆర్బీకేల ద్వారా పలు సేవలు అందిస్తున్నారని చెప్పారు. భవిష్యత్ తరాలు బాగు కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

కరోనాలో కనిపించని ప్రతిపక్ష నాయకులు

కరోనా కాలంలో ప్రతిపక్ష నాయకులకు ప్రజలు కనిపించలేదని ఎద్దేవా చేశారు. ఆ రోజు ప్రజాసేవలో తరించింది ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలేనని మోహిత్ రెడ్డి గుర్తు చేశారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా..

ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నాయకత్వంలో తిరుపతి రూరల్ మండలంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తున్నట్లు తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి తెలిపారు. పుదిపట్ల పంచాయతీలో రూ.7.64 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రూ.22.15 కోట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. చెర్లోపల్లి పంచాయతీలో రూ.10.53 కోట్లతో అభివృద్ధి పనులు, రూ.18.20 కోట్ల సంక్షేమ నిధులు ఇచ్చామన్నారు. లింగేశ్వర నగర్ పంచాయతీలో రూ.5.88 కోట్ల అభివృద్ధి, రూ.16.87 కోట్ల సంక్షేమ నిధులు, పాడిపేట పంచాయతీలో రూ.6.70 కోట్లు అభివృద్ధి పనులు, రూ.35.01 కోట్ల సంక్షేమ నిధులు, పేరూరులో రూ.25.03 కోట్ల అభివృద్ధి పనులు, పేరూరు–1లో రూ.28.21 కోట్లు, హరిపురం కాలనీలో రూ.23.06 కోట్లు, విద్యానగర్‌లో రూ.15.05 కోట్లు సంక్షేమ నిధులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, ఎంపీడీవో రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతి ఇంటా వెలుగులు

- పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య
- నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే ఆర్థిక ప్రయోజనాలు
- తుడా ఛైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి జన నీరాజనం





చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి పాడిపేటలో పూలవర్షం కురిపిస్తున్న అభిమానులు, పుదిపట్ల పంచాయతీలో క్రేన్ ద్వారా గజమాల వేసి స్వాగతం పలుకుతున్న నాయకులు

తిరుపతి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు విరాజిల్లుతున్నాయని తుడా ఛైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా పాడిపేట, రామానుజపల్లి, చెర్లోపల్లి, పుదిపట్ల, పేరూరు, లింగేశ్వరనగర్ పంచాయతీల్లో పర్యటించారు. ఆయనకు పుదిపట్ల పంచాయతీలో పార్టీ శ్రేణులు భారీ గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. యువకులు బైక్ ర్యాలీతో ఆహ్వానం పలికారు. వారితో పాటు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బైక్ నడుపుతూ యువకుల్లో ఉత్సాహాన్ని నింపారు. సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేయడం అభినందనీయమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులతో పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య చేరువైందన్నారు. అవినీతి రహిత పాలనతో దేశంలోనే ఆదర్శంగా నిలిచినట్టు తెలిపారు. సంక్షేమ పథకాల ఆర్థిక ప్రయోజనాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే జమచేస్తున్నట్టు వివరించారు. నాడు దివంగత మహానేత వైఎస్సార్ రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చారని, నేడు ఆయన తనయుడు జగనన్న పెట్టుబడి సాయం నుంచి విత్తనం, పంట కొనుగోలు వరకు ఆర్బీకేల ద్వారా పలు సేవలు అందిస్తున్నారని చెప్పారు. భవిష్యత్ తరాలు బాగు కోసం.. సంక్షేమ పథకాల మళ్లీ కొనసాగాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో పసుపు కుంకుమ ఇచ్చే ప్రభుత్వం కావాలా..?? ఐదు సంవత్సరాల పాటు సంక్షేమం, అభివృద్ధి కావాలా అని ప్రశ్నించారు.

కరోనాలో కనిపించని ప్రతిపక్ష నాయకులు

కరోనా కాలంలో ప్రతిపక్ష పార్టీ నాయకులకు ప్రజలు కనిపించలేదని ఎద్దేవా చేశారు. ఆ రోజు చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజా సేవలో తరించిన ఏకైక నాయకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులేనని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గుర్తు చేశారు. రాయల చెరువు కట్ట దెబ్బతిని పరిసర ప్రాంత ప్రజల ప్రాణాలకు ముప్పు నెలకొన్న సమయంలోనూ ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అండగా నిలిచి కట్ట మరమ్మతులు చేయించారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా..

ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నాయకత్వంలో తిరుపతి రూరల్ మండలంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తుడా ఛైర్మన్ మోహిత్‌రెడ్డి తెలిపారు. పుదిపట్ల పంచాయతీలో రూ.7.64 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రూ.22.15 కోట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. చెర్లోపల్లి పంచాయతీలో రూ.10.53 కోట్లతో అభివృద్ధి పనులు, రూ.18.20 కోట్ల సంక్షేమ నిధులు అందజేశామన్నారు. లింగేశ్వర నగర్ పంచాయతీలో రూ.5.88 కోట్ల అభివృద్ధి, రూ.16.87 కోట్ల సంక్షేమ నిధులు, పాడిపేట పంచాయతీలో రూ.6.70 కోట్లు అభివృద్ధి పనులు, రూ.35.01 కోట్ల సంక్షేమ నిధులు, పేరూరులో రూ.25.03 కోట్ల అభివృద్ధి పనులు, పేరూరు - 1 పరిధిలో రూ.28.21 కోట్లు, హరిపురం కాలనీలో రూ.23.06 కోట్లు, విద్యానగర్‌లో రూ.15.05 కోట్లు సంక్షేమ నిధులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, ఎంపీడీవో రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

క్లుప్తంగా

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు



గుల్లావాండ్లపల్లె పాఠశాలలో ఎంపీపీ యుగంధర్‌రెడ్డి

భాకరాపేట: ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం కోటబైలు పంచాయతీ గుల్లావాండ్లపల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. బోధన, మధ్యాహ్న భోజనం, డెస్కుల సౌకర్యం తదితరాలపై విద్యార్థులను ఆరా తీశారు. స్థానిక సర్పంచ్ రెడ్డెమ్మ, ఎంపీటీసీ నిర్మల పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

చంద్రగిరి: పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారిలో హెరిటేజ్ సమీపంలో గురువారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. ఎర్రావారిపాళెం మండలం బోడేవాండ్లపల్లికి చెందిన రెడ్డెప్ప కువైట్‌లో పనిచేస్తూ సెలవుపై వచ్చాడు. తన ద్విచక్ర వాహనంలో తిరుమల వెళ్లి శ్రీవారిని దర్శించుకుని తిరిగి బయలుదేరాడు. పాకాల వైపు వెళ్తున్న క్రమంలో హెరిటేజ్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడిన రెడ్డెప్పను స్థానికులు 108లో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రావి, వేప చెట్లకు పెళ్లి



వేదాంతపురంలో రావి, వేప చెట్లకు కల్యాణం చేస్తున్న అర్చకులు, పెద్దలు

తిరుపతి రూరల్: వేదాంతపురం పంచాయతీ అగ్రహారం గ్రామస్తులు గురువారం రావి, వేప చెట్లకు వివాహం జరిపించారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, సకాలంలో వర్షాలు కురవాలని కోరుతూ గ్రామానికి చెందిన ముత్యాలయ్య, పద్మావతమ్మ దంపతులు గత 18 సంవత్సరాలుగా సత్యమ్మ ఆలయం వద్ద ఉన్న వేప, రావి చెట్లకు పెళ్లి వేడుకలను జరిపిస్తున్నారు. అందులో భాగంగా రావిచెట్టును శివుడుగా, వేప చెట్టును పార్వతి దేవిగా పట్టుబట్టలతో అలంకరించారు. అనంతరం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ గ్రామ ప్రజల శివనామ స్మరణతో కల్యాణోత్సవాన్ని కనుల పండువగా జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. బీజేపీ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి, మురళి, వరసిద్ధి వినాయక స్వామి ఆలయం ధర్మకర్త కొండే చెంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలి

తిరుపతి కల్చరల్: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలని సెట్విన్ సీఈవో మురళీకృష్ణ, రిటైర్డ్ కమిషనర్ మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మబ్బు సూర్యనారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్, సెట్విన్ సంయుక్తంగా గురువారం ఒక ప్రైవేటు హోటల్‌లో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ టైలరింగ్‌లో శిక్షణ పొంది స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. హోటల్ రంగంలో రాణిస్తున్న మబ్బు సూర్యనారాయణరెడ్డి సేవా కార్యక్రమాల ద్వారా మహిళలు, విద్యార్థులు, దివ్యాంగులు, పేదలకు చేయూత ఇవ్వడం అభినందనీయమన్నారు. మబ్బు సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పేద 50 మంది మహిళలను రెండు బ్యాచ్‌లుగా టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అభినయ ఆర్ట్స్ కార్యదర్శి బీఎస్.రెడ్డి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు తుడా ఛైర్మన్‌కు ఆహ్వానం



మహా శివరాత్రి పోస్టర్లను ఆవిష్కరిస్తున్న తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, ఆలయ ఛైర్మన్ శ్రీధర్ రెడ్డి

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు యోగిమల్లవరంలో ఉన్న కామాక్షమ్మంబ సమేత పరాశరేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆలయ ఛైర్మన్ శ్రీధర్ రెడ్డి ఆహ్వానించారు. ఆయన గురువారం తుమ్మలగుంటలోని తుడా ఛైర్మన్ ఇంటి వద్ద శివరాత్రి వేడుకల పోస్టర్లను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆలయ ఛైర్మన్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 8 నుంచి 10వ తేదీ వరకు శివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మార్చి 8న ప్రత్యేక అభిషేకం, మధ్యాహ్నం ప్రదోష అభిషేకం, 9న ఏకాంత సేవ, అన్నదానం, 10న స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో పాల్గొనే భక్తులు రూ.400 చెల్లించాల్సి ఉంటుందన్నారు. శివరాత్రి కార్యక్రమాలకు సర్పంచ్ కె.రామచంద్రా రెడ్డి ఉభయదాతగా వ్యవహరిస్తారని వివరించారు. కార్యక్రమంలో ఈవో మమత, ప్రధాన అర్చకులు మూర్తి గురుకుల్, పాలక మండలి సభ్యులు తిరుపాల్ రెడ్డి, వాసు, వార్డు మెంబర్ లోకేశ్వర్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు సూర్య, శరవణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి పోలీస్ స్టేషన్ తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ మల్లికాగార్గ్

చంద్రగిరి: తిరుపతి జిల్లా ఎస్పీ మలికాగార్గ్ గురువారం చంద్రగిరి సబ్ డివిజన్, చంద్రగిరి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఎస్‌హెచ్‌వో, స్టేషన్ సిబ్బంది పనితీరును సమీక్షించారు. జనరల్ డైరీ, కేసు డైరీ, కోర్టు క్యాలెండర్ తదితర రికార్డులను పరిశీలించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మహిళా సంబంధిత నేరాలపై వెంటనే స్పందించాలని సూచించారు. భాకరాపేట ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. గాదంకి టోల్ ప్లాజా, రంగంపేట చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టి అక్రమ రవాణాను అరికట్టాలని పేర్కొన్నారు. చంద్రగిరి కోట గ్రామం, శ్రీనివాస మంగాపురం, శ్రీవారి మెట్టు మార్గం, తొండవాడ పరిసర ప్రాంతాల నుంచి హైవే రహదారుల వరకు నిరంతరం గస్తీ చేస్తూ బ్లూ కోట్స్, బీట్ సిస్టంను బలోపేతం చేయాలన్నారు. సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో స్టేషన్ పరిధిలో ఉన్న కేడీలు, రౌడీషీటర్లు, పాత నేరస్తులు, అనుమానితులపై నిఘా ఉంచాలన్నారు. ఇప్పటివరకు బైండోవర్ చేసిన వారి వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో చంద్రగిరి డీఎస్పీ శరత్‌రాజ్ కుమార్, సీఐలు రామయ్య, శ్రీకాంత్ రెడ్డి, మస్తాన్ వలి, ఎస్‌ఐలు అనిత, జగన్నాథ రెడ్డి, చిరంజీవి, షేక్‌షా వలి, ఈశ్వరయ్య, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

విద్యే విలువైన ఆభరణం

తిరుపతి(అలిపిరి): విద్యే విలువైన ఆభరణమని, బాలికలు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కె.మధుసూదన్ తెలిపారు. సత్యనారాయణపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఆర్‌పీఎఫ్ (రైల్వే) ఆధ్వర్యంలో 'పిల్లలు–వారి భద్రత, బాలికా విద్య–పరిరక్షణ, అదనపు పాఠ్యాంశాలను నేర్చుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ బాలికలు చదువుతోపాటు స్వీయ రక్షణపై శిక్షణ తీసుకోవాలని సూచించారు. 100, 139, 1098, 181 టోల్ ఫ్రీ నంబర్ల గురించి వివరించారు. పదో తరగతి అనంతరం ఎంచుకోవాల్సిన కోర్సులు, ఉపాధి అవకాశాల గురించి రూపొందించిన కెరీర్ గైడెన్స్ బుక్‌లెట్లను విద్యార్థినులకు అందజేశారు.

సంక్షేమం, అభివృద్ధే మా అజెండా



హర్షిత్ రెడ్డిని సత్కరిస్తున్న వెంకటంపేట గ్రామస్తులు

చంద్రగిరి: ప్రతి గడపకూ సంక్షేమం అందించడం, అభివృద్ధి పనులు చేపట్టడమే అజెండాగా సీఎం జగనన్న, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పనిచేస్తున్నారని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, ఎంపీపీ హేమేంద్ర కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్‌రెడ్డి తెలిపారు. వారు గురువారం రాయలపురం పంచాయతీ వెంకటంపేట, తోటిపల్లి, రాయలపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతిఇంటికీ వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలను వివరించారు. చేసిన మంచిని గుర్తు చేసుకుని వచ్చే ఎన్నికల్లో మరోమారు వైఎస్సార్ సీపీని ఆదరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

రూ.40 లక్షలతో కాలువ నిర్మాణానికి భూమి పూజ

వెంకటంపేటలో ఎన్నో ఏళ్లుగా మురుగుతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఉపశమనం కల్పిస్తూ రూ.40 లక్షలతో కాలువ నిర్మాణ పనులు చేపట్టారు. పనులకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గురువారం భూమి పూజ చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఏళ్ల కాలం నాటి సమస్యకు తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శాశ్వత పరిష్కారం చూపడంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మస్తాన్, సర్పంచ్ వెంకటయ్య, డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, పసల నాగరాజు, ఉప సర్పంచ్ సతీష్, స్థానిక నాయకులు సరస్వతి, నిరంజన్, ద్రాక్షాయణి, పాని, హేమలత, నాగార్జున, హరి, ఆనందయ్య, మోహనయ్య, అబ్బులు, అనిత, వాసు, బాబు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట



పల్లెబాటలో ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

భాకరాపేట: జగనన్న ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి తెలిపారు. వారు గురువారం చిన్నగొట్టిగల్లు మండలం కోటబైలు పంచాయతీలో పల్లెబాట చేపట్టారు. ప్రతి గడపకూ వెళ్లి సంక్షేమ పథకాలు అందాయా లేదా అని ఆరా తీశారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీలో రూ.20 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ స్వరూప, పార్టీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, సర్పంచ్ రెడ్డెమ్మ, ఎంపీటీసీ నిర్మల, డివిజన్ పార్టీ అధ్యక్షుడు అక్బర్, మాజీ సర్పంచ్ చినబాబు, మహేంద్రరెడ్డి, రామ్మూర్తి, రఫీ, ఉప సర్పంచ్ మాబాసాహెబ్,, చెంగల్‌రెడ్డి, చలపతి పాల్గొన్నారు.

మంచిని గుర్తించి ఆదరించండి



గ్రామస్తులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి

రామచంద్రాపురం: వైఎస్సార్ సీపీ పాలనలో నాలుగున్నరేళ్లలో జరిగిన మంచిన గుర్తించి మరోసారి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించాలని తుడా ఛైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి కోరారు. ఆయన గురువారం గంగిరెడ్డిపల్లి పంచాయతీ తోకగుట్ట ఇండ్లు, గంగిరెడ్డిపల్లి ఏఏడబ్ల్యూ, గంగిరెడ్డిపల్లి, పద్మవల్లిపురంలో పల్లె బాట చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీరాణి, సర్పంచి భారతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దామోదర్ రెడ్డి, ఎంపీటీసీ మునీంద్ర యాదవ్, డివిజన్ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, బాబుయాదవ్, నాయకులు లక్ష్మీపతి యాదవ్, యశ్వంత్, పుష్పకాంత్‌రెడ్డి, రాజేంద్ర పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు



గడపగడపకూ పాదయాత్రలో అభివృద్ధిని వివరిస్తున్న పులికేశవమూర్తిరెడ్డి

పాకాల: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి పల్లె ప్రగతి పథంలో పయనిస్తోందని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆ పార్టీ పాకాల రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ పులికేశవమూర్తిరెడ్డి తెలిపారు. ఆయన గురువారం పేరసానిపల్లి పంచాయతీ కుమ్మరపల్లి, తురకపల్లి, గుండ్లగుట్టపల్లి, గుట్టమీద ఇండ్లు, కొత్తపల్లి, కొత్తపల్లి ఎస్టీ కాలనీ, పేరసానిపల్లిలో గడప గడపకూ పాదయాత్ర చేపట్టారు. ఆయనకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని వివరించారు. నవరత్నాల పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని, పల్లెలన్నీ అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. కులం, మతం, ప్రాంతం, పార్టీ తేడాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలను అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాకాల మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. అలాగే రూ.కోట్లు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ఎమ్మెల్యే తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తుడా ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి మండల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని వివరించారు. ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, పార్టీ కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ ఖాజామస్తాన్, ఎంపీటీసీలు మధు, సురేష్, పవన్‌కుమార్, రహీం, వినాయక, గోపీ, రమేష్, సుబ్రమణ్యం, శ్రీనివాసులు, నాగూర్, నవీన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

- 29న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం



గంటకు సుగంధ ద్రవ్యాల మిశ్రమాన్ని సంప్రోక్షణ చేస్తున్న అధికారులు,



ఆలయ అధికారులకు పరదాలు అందజేస్తున్న దాత

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వెంకన్న ఆలయంలో ఈ నెల 29 నుంచి మార్చి 8 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేశారు. తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉదయం 6 నుంచి 10.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నాముకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలిపిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. ఉదయం 11 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించారు.

పరదాలు విరాళం

ఆలయానికి తిరుపతికి చెందిన మణి రెండు పరదాలు, రెండు కురాళాలు విరాళంగా అందించారు. రానున్న బ్రహ్మోత్సవాల్లో వీటిని వినియోగించనున్నారు. ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు

29న ఉదయం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేష వాహనం, మార్చి 1న ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనం 2న ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపు పందిరి వాహనం, 3న ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం, 4న ఉదయం పల్లకి ఉత్సవం(మోహినీ అవతారం), రాత్రి గరుడ వాహనం, 5న ఉదయం హనుమంత వాహనం, సాయంత్రం స్వర్ణరథం, రాత్రి గజ వాహనం, 6న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 7న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 8న ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ సందర్భంగా ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, రాత్రి 7 నుంచి 8 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు వాహన సేవలు నిర్వహించనున్నారు.